సాక్షి
రంగారెడ్డి
శనివారం । 16 । ఆగస్టు । 2025



ప్రతిభకు పురస్కారం

స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులకు అవార్డులు ప్రదానం చేశారు. 8లో ▸



ఎగరని జెండా

స్వాతంత్ర్య దినోత్సవం రోజు వార్డు కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగరకపోవడంపై స్థానికులు మండిపడ్డారు. 8లో ▸



బానిస కావొద్దు

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కందుకూరు సీఐ సీతారామ్ శుక్రవారం సూచించారు. 8లో ▸

న్యూస్‌రీల్

1,500 గాంధీజీ విగ్రహాల ప్రదర్శన



ప్రదర్శనకు ఉంచిన గాంధీ విగ్రహాలు

తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధి మన్నెగూడలోని శ్లోకా ఇంటర్నేషనల్ స్కూల్‌లో శుక్రవారం స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని 1,500 మహాత్మా గాంధీ విగ్రహాలను ప్రదర్శించారు. గాంధీ గ్లోబల్ క్లబ్ ఫ్యామిలీ సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆ సంస్థ చైర్మన్ గున్నా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్రదర్శనతో విద్యార్థులకు గాంధీ గొప్పతనాన్ని తెలియజేయడమే ప్రధాన ఉద్దేశమన్నారు. ఒకే పాఠశాలలో 1,500 విగ్రహాలను ప్రదర్శించినందుకుగాను వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకుందని ఇంటర్నేషనల్ చీఫ్ కో–ఆర్డినేటర్ బింగి నరేందర్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు స్కూల్ ఎండీ చింతల సంగమేశ్వర గుప్తాకు మెమెంటోను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాలనీలను గాలికొదిలేసిన ప్రభుత్వం



గుర్రంగూడలో వరద కాలనీలను పర్యటిస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

బడంగ్‌పేట్: వరద ముంపు కాలనీలను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి అన్నారు. గుర్రంగూడ, శ్రీనివాసపురం, పంచాయతీరాజ్‌నగర్ తదితర ముంపు కాలనీలను శుక్రవారం ఆమె సందర్శించారు. వరద ఉన్న కాలనీలల్లో పర్యటించి ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో వర్షాలు, వరదలపై ముందస్తు హెచ్చరికలు జారీ చేయడంతో పాటు డ్రైనేజీ నాలాలను శుభ్రం చేయించేవారన్నారు. దీంతో ప్రజలకు ఇబ్బంది ఎదురు కాలేదని తెలిపారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తంచేశారు. మాజీ కౌన్సిలర్ గుర్రం సాయికిరణ్‌రెడ్డి, కాలనీవాసులు ఉన్నారు.

'మార్వాడీ గో బ్యాక్'!

18న వ్యాపార సంస్థల బంద్



మార్వాడీలకు వ్యతిరేకంగా ముద్రించిన కరపత్రం

ఆమనగల్లు: స్థానిక వ్యాపార సంఘాలు 'మార్వాడీ గో బ్యాక్' ఉద్యమానికి సిద్ధమయ్యాయి. మనప్రాంతం.. మన వ్యాపారం పేరుతో ఆందోళనకు శ్రీకారం చుట్టాయి. ఇందులో భాగంగా ఈనెల 18న ఆమనగల్లు పట్టణ బంద్‌కు పిలుపునిచ్చాయి. మార్వాడీలు కిరాణం, స్వీట్స్, హార్డ్‌వేర్‌తో పాటు అన్ని రకాల వ్యాపారాలను ప్రారంభించారని, దీన్ని స్థానిక వ్యాపార సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయని తెలిపారు. బంద్‌కు మద్దతు పలకాలని కోరుతూ కరపత్రాలు పంచుతున్నాయి.

సహకార సంఘం చైర్మన్‌గా జైపాల్‌రెడ్డి



చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న జైపాల్‌రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్: బాటసింగారం రైతు సేవా సహకార సంఘం చైర్మన్‌గా కొత్తపల్లి జైపాల్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సహకార సంఘం పరిధిలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకుని ఇష్టారాజ్యంగా వడ్డీలు మాఫీ చేశాడంటూ తాజా మాజీ చైర్మన్ చేగూరి భరత్ కుమార్‌పై కొంతమంది మాజీ సర్పంచులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన జిల్లా సహకార శాఖ అధికారులు ఆయన్ని పదవి నుంచి తొలగించారు. అనంతరం జైపాల్‌రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సంఘం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో బాటసింగారం రైతు సేవా సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కందాడి మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రెడ్డి, మేనేజర్ జక్కుల ఐలేశ్ పాల్గొన్నారు.



అమ్మవారి అవతారంలో ప్రదర్శన

ఆదర్శంగా తీర్చిదిద్దుతా





మాట్లాడుతున్న వేం నరేందర్‌రెడ్డి

జెండావిష్కరణలో నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రంగారెడ్డి, శంకర్, ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి, ఇతర నాయకులు, జిల్లా అధికారులు

మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి కృషి

- సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి
- కలెక్టరేట్‌లో ఘనంగా స్వాతంత్ర్య సంబరాలు
- హాజరైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ప్రముఖులు

ఇబ్రహీంపట్నం రూరల్: ప్రజాపాలనలో పరిశ్రమల ఖిల్లాగా పేరొందిన రంగారెడ్డి జిల్లా అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా నిలుస్తుందని సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ సి.నారాయణరెడ్డితో కలిసి పోలీసు గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. మూసీ నది ప్రక్షాళన, పునరుజ్జీవనం కోసం రాష్ట్ర ప్రభుత్వం మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టును పూర్తి చేయాలని నిర్ణయించిందన్నారు. మొదటి దశలో మూసీ ప్రవహిస్తున్న ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తుందన్నారు. రెండో దశలో బఫర్‌జోన్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం, చెక్ డ్యామ్‌ల నిర్మాణం, బోటింగ్ ఏర్పాట్లపై దృష్టి పెట్టిందని చెప్పారు.

ఫ్యూచర్ సిటీకి రేడియల్ రోడ్డు

ఆర్ఆర్ఆర్, ఔటర్‌రింగ్ రోడ్డులను అనుసంధానించడానికి వివిధ ప్రాంతాలలో రేడియల్ రోడ్లను నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. అందులో భాగంగా మన జిల్లాలో మొదటగా 300 అడుగుల వెడల్పుతో రూ.4వేల కోట్ల అంచనా వ్యయంతో గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు రావిర్యాల ఓఆర్ఆర్ ఇంటర్ ఛేంజ్ నుంచి ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామాల మధ్య 41.5 కిలోమీటర్లతో నిర్మిస్తున్నామన్నారు. హైదరాబాద్ మహానగరంతో పాటు ఫ్యూచర్ సిటీ మధ్య కనెక్టివిటీ గణనీయంగా మెరుగుపడుతుందని పారిశ్రామిక జోన్ల మధ్య వేగవంతమైన, సురక్షితమైన ప్రయాణానికి మార్గం సుగమం చేస్తున్నామన్నారు.

అర్హులందరికీ ఇళ్లు, రేషన్‌కార్డులు

పేదలకు సొంతింటి కలను నెరవేర్చి వారి జీవన ప్రమాణాలు మెరుగుపర్చడానికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తుందన్నారు. నాలుగు విడతల్లో రూ.5 లక్షలు మంజూరు చేసి లబ్ధిదారుడి ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 30,939 కొత్త కార్డులు జారీ చేశామని ప్రకటించారు. భూ వివాదాలు లేని తెలంగాణే లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా భూ భారతి 2025 నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకొచ్చామన్నారు. సదస్సుల్లో 22,145 అర్జీలు రాగా మండల, డివిజన్ స్థాయిలో అప్పీల్ వ్యవస్థ ద్వారా త్వరితగతిన రైతులకు పరిష్కారం దిశగా పని చేస్తున్నామన్నారు.

సన్నబియ్యం పంపిణీ

గతేడాది ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ ప్రారంభించామన్నారు. జిల్లాలో 936 చౌక ధరల దుకాణాల ద్వారా ప్రతి నెలా 6 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని ప్రకటించారు. స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను ఈ ఏడాది రాష్ట్ర శాసన సభ ఆమోదించి, కేంద్ర ప్రభుత్వానికి పంపామన్నారు.

192 మందికి ప్రశంసాపత్రాలు

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కళారూపాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆపరేషన్ సిందూర్, బతుకమ్మ, తెలంగాణ సంస్కృతిని తెలిపే బోనాల ఉత్సవాల శకటాలు కట్టిపడేశాయి. జిల్లాలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు 192 మంది అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, గడ్డిఅన్నారం ఏఎంసీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు చంద్రారెడ్డి, శ్రీనివాస్, డీసీపీ సునీతారెడ్డి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విదేశీయుల పార్టీ భగ్నం



అనుమతి లేకుండా పార్టీ నిర్వహిస్తూ పట్టుబడిన విదేశీయులు

పోలీసుల అదుపులో 51 మంది

- వీరిలో 37 మంది మహిళలు, 14 మంది పురుషులు
- 20 లీటర్ల విదేశీ మద్యం, 65 బీర్లు, హుక్కా స్వాధీనం
- పట్టుబడిన వారిలో ఉగాండా, కెన్యా, నైజీరియా లిబేరియా, క్యామరోన్ దేశస్తులు



మీడియాతో మాట్లాడుతున్న రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్

మొయినాబాద్: ఓ ఫామ్ హౌస్‌లో విదేశీయులు నిర్వహిస్తున్న బర్త్ డే పార్టీని పోలీసులు భగ్నం చేశారు. పార్టీలో డ్రగ్స్ వినియోగిస్తున్నారన్న సమాచారంతో ఎస్ఓటీ, మొయినాబాద్ పోలీసులు దాడి చేసి 51 మందిని పట్టుకున్నారు. వీరి నుంచి హుక్కా, విదేశీ మద్యం స్వాధీనం చేసుకున్నారు. స్థానికంగా తీవ్ర కలకలం రేపిన ఈ సంఘటన మొయినాబాద్ మండలం బాకారం రెవెన్యూలోని ఎస్కే నేచర్ రీట్రీట్ ఫాంహౌస్‌లో గురువారం రాత్రి జరిగింది. రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉగాండా, కెన్యా, లిబేరియా, నైజీరియా, క్యామరోన్ దేశాలకు చెందిన 51 మంది విదేశీయులు కొంత కాలంగా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఉంటున్నారు. వీరందరికీ వాట్సాప్ గ్రూప్ ఉంది. మమా అనే మహిళ బర్త్‌డే సందర్భంగా అందరికీ పార్టీ ఇచ్చేందుకు ఆన్‌లైన్‌లో ఫామ్ హౌస్‌ను బుక్‌చేసింది. వేడుకల్లో పాల్గొనేందుకు గురువారం సాయంత్రం అందరూ ఇక్కడికి చేరుకున్నారు. రాత్రి 11.30 గంటలకు పార్టీలో డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు ఎస్ఓటీ పోలీసులకు సమాచారం అందింది. దీంతో స్థానిక పోలీసులతో కలిసి దాడి చేశారు. 20నుంచి 35 ఏళ్ల వయసున్న 37 మంది మహిళలు, 14 మంది పురుషులను పట్టుకున్నారు. ఫాంహౌస్ వద్ద భారీ భద్రత ఏర్పాటు చేసి గురువారం రాత్రి 11.30 నుంచి శుక్రవారం సాయంత్రం 5గంటల వరకు లోపలే ఉంచి తనిఖీలు చేశారు.

హుక్కా, విదేశీ మద్యం..

ఫాంహౌస్‌లో బర్త్ డే పార్టీ నిర్వహిస్తున్న విదేశీయులు ఎలాంటి అనుమతి లేకుండా హుక్కా, విదేశీ మద్యం వినియోగిస్తున్నారని పోలీసులు గుర్తించారు. వీరినుంచి హుక్కాతోపాటు 20 లీటర్ల విదేశీ మద్యం బాటిళ్లు, 65 బీర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు సమాచారం ఉండటంతో కొంత మందికి నార్కోటిక్ పరీక్షలు నిర్వహించగా ముగ్గురు మహిళలకు పాజిటివ్ వచ్చినట్లు తెలిసింది. తనిఖీల్లో డ్రగ్స్ దొరకలేదు. పాజిటివ్ వచ్చిన ముగ్గురు మహిళలు గతంలో డ్రగ్స్ తీసుకుని ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.

ఇమ్మిగ్రేషన్ అధికారుల తనిఖీ..

పట్టుబడిన వారిని శంషాబాద్ విమానాశ్రయం ఇమ్మిగ్రేషన్ అధికారులు తనిఖీ చేశారు. శుక్రవారం ఉదయం ఫాంహౌస్‌కు వచ్చి వీసా, పాస్‌పోర్టులు పరిశీలించారు. అయితే పూర్తిగా మద్యం మత్తులో ఉన్న విదేశీయులు వీరికి సహకరించనట్లు తెలిసింది. అధికారులకు తప్పుడు వివరాలు చెప్పినట్లు సమాచారం. పట్టుబడిన వారిలో 15 మంది నగరంలోని వివిధ యూనివర్సిటీల్లో చదువుతున్నట్లు పోలీసులు గుర్తించారు. పత్రాలు సరిగా లేకుండా వీసా గడువు ముగిసిన 36 మందిని వారి స్వదేశాల పంపించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అనుమతి లేకుండా ఫామ్‌హౌస్‌ను అద్దెకు ఇచ్చిన నిర్వాహకుడిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు చెప్పారు.

సమస్యలు పరిష్కరించాలి

మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమ



మాట్లాడుతున్న రమ

ఇబ్రహీంపట్నం: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.రమ డిమాండ్ చేశారు. అక్టోబర్ 26, 27 తేదీల్లో ఇబ్రహీంపట్నంలో నిర్వహించే ఆ సంఘం 4వ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం ఏర్పాటు సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికుల శ్రమను ప్రభుత్వం గుర్తించడం లేదని, పని భద్రత కరువైందన్నారు. 25 ఏళ్లుగా పనిచేస్తున్నా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు నోచుకోవడం లేదన్నారు. కేవలం రూ.3 వేల వేతనం నెలకు ఇస్తే కుటుంబం ఎలా గడుస్తుందన్నారు. ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఆహ్వాన సంఘం ఏర్పాటు

మహాసభల ఆహ్వాన సంఘం చైర్మన్‌గా పి.యాదయ్య, వైస్ చైర్మన్‌గా చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శిగా స్వప్న, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా అలివేల, కార్యదర్శిగా పద్మ, కోశాధికారి నవనీతతో పాటు సభ్యులుగా రాజు, కవిత, బ్రహ్మయ్య, సామేల్, ఉమా, గణేశ్, కిషన్, ఎల్లేశ్, బుగ్గరాములు, కృష్ణ, నర్సింహ, చందునాయక్, పాండు తదితరులను ఎన్నుకున్నారు.

ఓర్వలేకే తప్పుడు ఫిర్యాదులు



మట్లాడుతున్న భరత్‌కుమార్ తదితరులు

బాటసింగారం సహకార సంఘం మాజీ చైర్మన్ భరత్‌కుమార్

అబ్దుల్లాపూర్‌మెట్: సహకార సంఘం అభివృద్ధిని చూసి ఓర్వలేక తనపై తప్పుడు ఫిర్యాదులు చేసి పదవి నుంచి తప్పించారని బాటసింగారం రైతు సేవా సహకార సంఘం మాజీ చైర్మన్ చేగూరి భరత్ కుమార్ అన్నారు. తారామతిపేటలోని తన నివాసంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తన హయాంలో ఎక్కడా అవినీతి జరగలేదన్నారు. కేవలం ఏడాదిన్నర కాలంలో దాదాపు రూ.12 కోట్ల మొండి బకాయిలు వసూలు చేశామని తెలిపారు. గతంలో చైర్మన్‌గా పనిచేసిన విఠల్‌రెడ్డి 2013 నుంచి 2020 మధ్యకాలంలో ఎలాంటి తీర్మానం లేకుండా 272 మందికి రూ.23 లక్షలకు పైగా రుణాలపై వడ్డీ మాఫీ చేశారని ఆరోపించారు. ఇదే తరహాలో తాను కూడా 58 మంది నిరుపేద రైతులు, చనిపోయిన రైతు కుటుంబాలకు వడ్డీలో రూ.15 లక్షల 46వేలు మాఫీ చేశామని తెలిపారు. మజీద్‌పూర్ మాజీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డితో పాటు అతని కుటుంబ సభ్యులు సంఘం నుంచి రూ.కోటిన్నర మేర రుణాలు తీసుకుని 11 ఏళ్లుగా చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని, ఇలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరించడంతోనే తనపై కుట్ర చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్లు మొగుళ్ల యాదిరెడ్డి, మేకల రాములు, చింతల లక్ష్మమ్మల తదితరులు పాల్గొన్నారు.

టాప్‌గేర్‌లో ఈ- బండి



సాక్షి, సిటీబ్యూరో: గ్రేటర్‌లో ఈ- బండి టాప్‌గేర్‌లో పరుగులు తీస్తోంది. ఈవీలపై జీవితకాల పన్ను మినహాయింపుతో ఈ ఏడాది ఇప్పటి వరకు లక్షకుపైగా ద్విచక్ర వాహనాలు, 22 వేల కార్లు రోడ్డెక్కాయి .కొంతకాలంగా ఈ రెండు కేటగిరీలకు చెందిన వాహనాల అమ్మకాలు ఊపందుకున్నట్లు ఆటోమొబైల్ వర్గాలు తెలిపాయి. ఈ సంవత్సరం కేంద్రం ప్రకటించిన ప్రోత్సాహకాలు కూడా ఎలక్ట్రిక్ వాహనాల దూకుడు పెరిగేందుకు దోహదం చేస్తున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఇంధన ధరలు భారంగా మారుతున్న దృష్ట్యా సామాన్య, మధ్య తరగతి వర్గాలు క్రమంగా పెట్రోల్, డీజిల్ వాహనాల నుంచి ఈవీలకు మారుతున్నారు. గ్రేటర్‌లో ఈ నెల 10 నాటికి 1,88,549 ద్విచక్ర వాహనాలు, 22,365 కార్లు నమోదైనట్లు ఆర్టీఏ అధికారులు తెలిపారు. కొత్తగా 5,097 ఆటోలు, మరో 5,363 తేలికపాటి వస్తు రవాణా వాహనాలు రోడ్డెక్కాయి. వివిధ కేటగిరీల్లో మొత్తం 2,21,374 ఎలక్ట్రిక్ వాహనాలు ఇప్పటి వరకు నమోదైనట్లు అధికారులు చెప్పారు. ఈ వాహనాలపై జీవితకాల పన్ను రూపంలో వాహనదారులకు రూ.91.93 లక్షల రాయితీ లభించింది. ఆటోలు, గూడ్స్ వాహనాలపై ప్రతి మూడు నెలలకోసారి విధించే క్వార్టర్లీ ట్యాక్స్ నుంచి కూడా మినహాయింపు లభించింది. ఎలక్ట్రిక్ వాహనాలపై ప్రభుత్వం ఇచ్చిన పన్ను రాయితీ అవకాశాన్ని వాహన కొనుగోలుదారులు సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ జేటీసీ రమేష్ సూచించారు.

వేతన వెతలు!

- ఐదు నెలలుగా నిలిచిన జీతాలు
- ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కష్టాలు
- ఆర్థిక ఇబ్బందుల్లో ల్యాబ్‌టెక్నీషియన్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు,
- 104 డ్రైవర్లు, ఏఎన్ఎంలు, సపోర్టింగ్ స్టాఫ్
- అప్పులు చేయాల్సి వస్తోందని ఆవేదన



సాక్షి, రంగారెడ్డిజిల్లా: వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం.. ప్రభుత్వం సకాలంలో నిధులు మంజూరు చేయకపోవడం.. వెరసి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. రెగ్యులర్ ఉద్యోగులకు మించి పని చేస్తున్నప్పటికీ అరకొరగా ఇచ్చే నెలవారీ వేతనాలు కూడా ఐదు నెలలుగా ఇవ్వకపోవడంతో ఆయా ఉద్యోగులంతా ఇంటి అద్దెల చెల్లింపు, నిత్యావసరాల కొనుగోలు, పిల్లల స్కూలు ఫీజుల కోసం స్నేహితులు, బంధువుల వద్ద చేయి చాచాల్సి వస్తోంది. చేసిన అప్పులు పేరుకపోతుండటం, గడువు ముగియడంతో ఇచ్చిన వారు తిరిగి చెల్లించాల్సిందిగా ఒత్తిడి తెస్తున్నారు. దీంతో ఆర్థికంగానే కాదు మానసికంగానూ కుంగిపోవాల్సి వస్తోంది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని వివిధ విభాగాల్లో ఏళ్లుగా ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పని చేస్తున్న 167 మంది ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మాసిస్ట్, డేటాఎంట్రీ ఆపరేటర్, డ్రైవర్, సెక్యూరిటీ గార్డు, ఏఎన్ఎంలు జీవితాలు అగమ్యగోచరంగా మారాయి.

థర్డ్ పార్టీ ఏజెన్సీ లేక నిలిచిన చెల్లింపులు

మారుమూల పల్లెల్లోని నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వం 104 సర్వీసులు అందుబాటులోకి తెచ్చింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాలకు వెళ్లి బీపీ, షుగర్, ఆస్తమా, ఫిట్స్, దగ్గు, జలుబు, జ్వరం, గర్భిణులకు పరీక్షలు చేసి నెలకు సరిపడా మందులు సరఫరా చేసేవారు. మొదట్లో హెచ్ఎంఆర్ఐ భాగస్వామ్యంతో సిబ్బంది నియామకం, వేతనాలు చెల్లింపు చేసేవారు. పదిహేనేళ్ల క్రితం ఉద్యోగులంతా 111 రోజుల పాటు ధర్నా చేసి థర్డ్ పార్టీ వ్యవస్థను రద్దు చేయించారు. తర్వాత కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి సారథ్యంలో థర్డ్‌పార్టీని ఎంపిక చేసి, దాని ద్వారా ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తున్నారు. జిల్లాలో 104 విభాగంలో ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మాసిస్ట్, డేటాఎంట్రీ ఆపరేటర్, డ్రైవర్, సెక్యూరిటీగార్డు మొత్తం 56 మంది ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పని చేస్తున్నారు. ల్యాబ్‌టెక్నీషియన్, ఫార్మాసిస్ట్‌కు నెలకు రూ.22,750 చెల్లిస్తుండగా పీఎఫ్ కటింగ్స్ పోను రూ.20,020 ఖాతాల్లో జమ చేస్తున్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్, డ్రైవర్‌కు రూ.19,500 వేతనంలో ఈఎస్ఐ, పీఎఫ్ కటింగ్ పోను రూ.17 వేల వరకు వారి ఖాతాల్లో జమ అవుతోంది. జిల్లాలో థర్డ్‌పార్టీ ఏజెన్సీ గడువు మార్చితో ముగిసింది. కొత్త ఏజెన్సీని ఇప్పటి వరకు ఎంపిక చేయలేదు. ఏ ఖాతా నుంచి సిబ్బందికి వేతనాలు చెల్లించాలనే అంశంపై సందిగ్ధం నెలకొంది.

ఉద్యోగ భద్రత కల్పించాలి

పదిహేడేళ్లుగా డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పని చేస్తున్నా. ఇప్పటి వరకు రెగ్యులర్ కాలేదు. వేతనం పెరగలేదు. ఇచ్చే కొద్దిపాటి కూడా నెలవారీగా ఇవ్వడం లేదు. నా భర్త కూడా ప్రైవేటు ఉద్యోగే. మాకు ఇద్దరు పిల్లలు. వారి స్కూలు ఫీజులు, ఇంటి అద్దె, నిత్యావసరాల కొనుగోలు కోసం అప్పులు చేయాల్సి వస్తోంది. ప్రతి నెలా విధిగా వేతనాలు చెల్లించాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి.

– ఝాన్సీ, డేటా ఎంట్రి ఆపరేటర్, షాద్‌నగర్

అప్పు చేయాల్సి వస్తోంది

కొండాపూర్ జిల్లా ఆస్పత్రిలోని తెలంగాణ డయాగ్నోస్టిక్స్ సెంటర్‌లో పని చేస్తున్నాను. అదే ప్రాంతంలో ఓ అద్దె ఇంట్లో ఉంటున్నా. నెలకు రూ.ఏడు వేలు చెల్లించాల్సి ఉంది. నాకు ఇద్దరు పిల్లలు. వారి స్కూలు ఫీజు, సరుకులు, ఇంటి అద్దె చెల్లింపు, ఇతర ఖర్చుల కోసం రూ.20వేలు అవుతోంది. ఐదు నెలలుగా వేతనాలు అందక బంధువులు, స్నేహితుల వద్ద అప్పు చేయాల్సి వస్తోంది.

– ఎస్.శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి, 104 యూనియన్

ఏజెన్సీని ఎంపిక చేయగానే..

ఔట్ సోర్సింగ్ సిబ్బందికి నేరుగా వేతనాలు చెల్లించే అవకాశం లేదు. థర్డ్‌పార్టీ ద్వారానే చెల్లించాల్సి ఉంది. ఇప్పటి వరకు ఉన్న ఏజెన్సీ గడువు ముగిసింది. రెన్యూవల్ లేదా కొత్త ఏజెన్సీ ఎంపికలో జాప్యం జరిగింది. వేతనాలకు సంబంధించి రూ.48 లక్షలు జిల్లా వైద్యారోగ్యశాఖ ఖాతాలో ఉన్నాయి. ఐదు నెలలుగా చెల్లింపు నిలిచి పోయిన మాట వాస్తవమే. ఏజెన్సీ ఎంపిక చేసిన వెంటనే చెల్లిస్తాం.

– డాక్టర్ వెంకటేశ్వర్‌రావు, డీఎంహెచ్ఓ

వార్డు ఆఫీస్‌పై ఎగరని జెండా



చిలుకూరులో కమిషనర్
ఖాజా మొయిజుద్దీన్‌ను ప్రశ్నిస్తున్న స్థానికులు

చిలుకూరులో మున్సిపల్ కమిషనర్‌ను నిలదీసిన ప్రజలు

మొయినాబాద్: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్క రించుకొని మున్సిపల్ పరిధిలోని వార్డు కార్యాల యాల వద్ద శుక్రవారం జాతీయ జెండాను ఎగరవే యకపోవడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయిజుద్దీన్ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది జనవరిలో మొయినాబాద్ మున్సిపాలిటీ కొత్తగా ఏర్పడింది. ఇందులో మొయినాబాద్, పెద్దమంగళా రం, చిలుకూరు, అప్పోజీగూడ, హిమాయత్‌నగర్, అజీజ్‌నగర్, ఎనికేపల్లి, ముర్తూజగూడ, సురంగల్ గ్రామ పంచాయతీలు విలీనమయ్యాయి. ఈ గ్రామాలు పంచాయతీలుగా ఉన్నప్పుడు జీపీ కార్యాలయాల వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేసేవారు. ప్రస్తుతం మున్సిపాలిటీగా మారడంతో పంచాయతీ కార్యాల యాలను వార్డు ఆఫీసులుగా మార్చారు. అయితే స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం వార్డు కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేయకపోవడంతో చిలుకూరు గ్రామస్తులు మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయిజుద్దీన్‌ను నిల దీశారు. వార్డు కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఎగురవేయవద్దనే నిబంధన ఎక్కడైనా ఉందా అంటూ ప్రశ్నించారు. కమిషనర్ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషనర్ స్థానికులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. మరోవైపు మిగతా గ్రామాల్లోని వార్డు కార్యాలయాల వద్ద సైతం జాతీయ జెండా ఎగరవేయకపోవడంతో ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ జాతీయ జెండాను అవమాన పరిచే విధంగా వ్యవహరించారని మండి పడ్డారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో కూలీ మృతి

కేశంపేట: దేవాలయ నిర్మాణ పనులు చేస్తుం డగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో ఓ కూలీ మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. కేశంపేట గ్రామంలో నిర్మిస్తున్న పోచమ్మ దేవాలయ పనులు చేసేందుకు తమిళనాడు రాష్ట్రానికి చెందిన రాజుకు కాంట్రాక్ట్ ఇచ్చారు. అతడి వద్ద అదే రాష్ట్రానికి చెందిన విజయబాలన్(40) పనులు చేసేందుకు గురు వారం గ్రామానికి వచ్చాడు. ఈ క్రమంలో శుక్రవారం పనులు చేస్తుండగా దేవాలయం పక్కనుంచి వెళ్తున్న విద్యుత్ తీగలు తగిలి షాక్‌కు గురయ్యాడు. గమనించిన గ్రామ స్తులు చికిత్స నిమిత్తం విజయబాలన్‌ను కేశం పేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అటు నుంచి అంబులెన్స్‌లో షాద్‌నగర్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమాధ్యలో మృతి చెం దాడు. ఈ విషయమై ఎలాంటి ఫిర్యాదులు అందలేదని పోలీసులు తెలిపారు.

అనాథాశ్రమంలో వృద్ధుడి మృతి



కన్నప్పస్వామి (ఫైల్)

ఇబ్రహీంపట్నం రూరల్: అనారోగ్యంతో అనాథాశ్రమంలో ఓ వృద్ధుడు మృతి చెందిన సంఘటన ఆదిబట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. నాదర్‌గుల్‌లో ఉన్న మాతృదేవోభవ అనాథ ఆశ్రమంలో కన్నప్ప స్వామి(66) రెండేళ్ల క్రితం నాంపల్లి రైల్వేస్టేషన్ ఫుట్‌పాత్ సమీపంలో సంచరిస్తుం డగా తీసుకొచ్చి ఆశ్రయం కల్పించారు. కొద్ది రోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధప డుతున్న ఆయన గురువారం మృతి చెం దాడు. మృతుడి వివరాలు తెలియలేదని, కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే పోలీసు లకు సమాచారం ఇవ్వాలన్నారు.

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

కందుకూరు సీఐ సీతారామ్

కందుకూరు: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సీఐ సీతారామ్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని సరస్వతిగూడలో ఎస్ఐలు పరమేష్, మహేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి డ్రగ్స్, మద్యంపై యువతకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు. మద్యం, గంజాయి, డ్రగ్స్ మత్తులో నేటి యువత చిత్తవుతుందన్నారు. విచక్షణ కోల్పోయి సైకోలుగా ప్రవర్తిస్తున్నారన్నారు. వీటిని కట్టడి చేయాల్సిన అవసరం ఉందన్నారు. యువత గం జాయి, డ్రగ్స్ లాంటి మాదకద్రవ్యాలు తీసుకు న్నట్లు తమ దృష్టికి వస్తే శాఖాపరంగా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనం తరం అందరితో డ్రగ్స్ వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయిం చారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌ముది రాజ్, యాదయ్య, రాము, మహేందర్, వినోద్, వం శీ, మల్లేష్, మహేందర్, జంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, అంజయ్య, కుమార్, యాదయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



సరస్వతిగూడలో అవగాహన కల్పిస్తున్న సీఐ

దేశాభివృద్ధిలో యువత కీలకం

కేశంపేట: దేశాభివృద్ధిలో యువత కీలకమని భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ నేషనల్ కమిషనర్ డాక్టర్ సుకుమార అన్నారు. మండల కేంద్రంలోని ఎడ్యుకాజ్ పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్య్ర వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. భార తదేశంలో అనేక శక్తిసామర్థ్యాలు ఉన్నాయని, యువత సద్వినియోగం చేసుకోని ఉన్నత శిఖ రాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకాస్ డైరెక్టర్లు నిరంజన్ శాస్త్రి, కిరణ్‌కుమార్ రెడ్డి, ఉషస్విని, పాఠశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల విద్యార్థులతో డాక్టర్ సుకుమార

దక్షిణమధ్య రైల్వేలో ఘనంగా స్వాతంత్య్ర వేడుకలు

సాక్షి, సిటీబ్యూరో: దక్షిణ మధ్య రైల్వేలో 79 వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సికింద్రాబాద్ రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రాంగణంలో జరిగినఇ వేడు కల్లో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సం జయ్ కుమార్ శ్రీవాస్తవ జాతీయ జెండాను ఎగురవేశారు. ఆర్‌పీఎఫ్ నిర్వహించిన పరే డ్‌లో పాల్గొని గౌరవ వందనం స్వీకరించారు. ఈ వేడుకల్లో దక్షిణ మధ్య రైల్వే అదనపు జన రల్ మేనేజర్ సత్య ప్రకాష్, ప్రిన్సిపల్ చీఫ్ సెక్యూరిటీ కమిషనర్ అరోమా సింగ్ ఠాకూర్, సీనియర్ రైల్వే అధికారులు, సిబ్బంది, కుటుం బ సభ్యులు, రైల్వే పాఠశాల,కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిభకు పురస్కారం

స్వాతంత్య్ర వేడుకలను పురస్కరించుకొని జిల్లాలో వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న ఉత్తమ అధికారులకు శుక్రవారం కలెక్టరేట్‌లో అవార్డులు ప్రదానం చేశారు. సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ఇతర ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 192 మంది అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

– సాక్షి బృందం, రంగారెడ్డి జిల్లా



కందుకూరు: సీఎం సలహాదారు నరేందర్‌రెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి



మహేశ్వరం: విద్యుత్ ఏఈ చక్రపాణి



కానిస్టేబుల్ భానుచందర్



జీపీ కార్యదర్శి జానయ్య



తహసీల్దార్ వెంకటప్రసాద్



పంచాయతీ సిబ్బంది బీరప్ప



పీహెచ్‌సీ డాక్టర్ నిఖిత



తలకొండపల్లి ఎంఈఓ త్రైలోక్య



శంకర్‌పల్లి తహసీల్దార్ సురేందర్



కొందుర్గు: ఏఓ సురేశ్‌రెడ్డి



ఎంపీహెచ్ఈఓ తిరుపతిరెడ్డి



తలకొండపల్లి ఎంపీడీఓ శ్రీకాంత్



పశువైద్యాధికారి చంద్రశేఖర్‌రెడ్డి



మున్సిపల్ కమిషనర్ వాణి



షాద్‌నగర్‌రూరల్: ఆర్డీఓ సరిత



ప్రత్యేకాధికారి రామారావు



చేవెళ్ల: ఆర్డీఓ చంద్రకళ



జిల్లా టెక్నికల్ మేనేజర్ రఘు



పంచాయతీ అధికారి శ్రీలత



కొత్తూరు: తహసీల్దార్ రవీందర్‌రెడ్డి



షాద్‌నగర్‌రూరల్: సీఐ విజయ్‌కుమార్



పంచాయతీ కార్యదర్శి తేజస్విని

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

చేవెళ్ల: మండలంలోని తంగడపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో రెండు రోజులుగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు ఘనంగా కొనసాగుతు న్నాయి. శుక్రవారం ఉదయం నుంచే గ్రామస్తు లంతా కలిసిమెలిసి పూజలో భాగమయ్యారు. పూజారులు మంత్రోచ్చారణలతో ద్వార తోరణ, ధ్వజకుంభ ఆరాధన, గాయత్రీ హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు హాజరై నిష్ఠతో క్రతువులు జరిపించారు.




ఆలయంలో కొనసాగుతున్న పూజలు



ప్రతిష్ఠ మహోత్సవంలో గ్రామస్తులు

అక్రమంగా తరలిస్తున్న గోవుల పట్టివేత



అక్రమంగా తరలిస్తున్న ఆవులు

కొందుర్గు: అక్రమంగా ఆవులను తరలిస్తున్న రెండు కంటెయినర్లను పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ రవీందర్ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని ఏలూరు జిల్లా నుంచి హైదరాబాద్ బహ దూర్‌పురాకు కంటెయినర్లలో ఆవులను తరలిస్తు న్నారనే పక్కా సమాచారంతో శుక్రవారం మధ్యాహ్నం రామచంద్రాపూర్ వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఏపి29 టీఏ9171, టీఎస్07 యూజీ5594 నంబర్లు కలిగిన కంటెయి నర్లలో అమానవీయంగా 90 ఆవులను తరలిస్తు న్నట్లు గుర్తించారు. వాహనాలను సీజ్ చేసి గోశాలకు తరలించారు. వాహనాల డ్రైవర్లు, క్లీనర్లు సునీల్, హతీఫ్‌ఖాన్, శంకర్, మహ్మద్ ఇస్తేశం మొద్దీన్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రవీందర్‌నాయక్ తెలిపారు. ఆవులను హైదరాబాద్ జియాగూడలోని శ్రీసమరిత్ కామధేను గోశాలకు తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఈ విషయమై దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

ఎంఎంఎస్ అందుకున్న ఏసీపీ మోహన్‌కుమార్

గోల్కొండ కోటలో ప్రదానం చేసిన ముఖ్యమంత్రి

సాక్షి, సిటీబ్యూరో: నగర ట్రాఫిక్ విభాగంలో మధ్య మండల ఏసీపీగా పని చేస్తున్న శ్రీరా ముల మోహన్‌కుమార్ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ (ఎంఎంఎస్) అందుకున్నారు. శుక్రవారం గోల్కొండ కోటలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రదానం చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన మోహన్‌కుమార్ 1995లో ఎస్సైగా పోలీసు విభాగంలోకి అడుగుపెట్టారు. 1996–99 మధ్య హబీబ్ నగర్, 2000–03 మధ్య చార్మినార్, 2003–09 మధ్య దక్షిణ మండలం టాస్క్‌ఫో ర్స్‌ల్లో ఎస్సైగా విధులు నిర్వర్తించారు. 2009లో ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొందారు. ఆపై మీర్‌చౌక్, దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్, చార్మినార్, పంజాగుట్ట, తూర్పు మండలం టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేశారు. 2018లో డీఎస్పీగా పదోన్నతి పొందిన మోహన్‌కుమార్ దక్షిణ మండలం స్పెషల్ బ్రాంచ్ ఏసీపీగా, సూర్యాపేట డీఎస్పీగా, నగర సీసీఎస్, పంజ గుట్ట ఏసీపీగా పని చేశారు.

'సహజవనరుల పరిరక్షణ అందరి లక్ష్యం కావాలి'

హైడ్రా కమిషనర్ రంగనాథ్

సాక్షి, సిటీబ్యూరో: సహజవనరుల పరిరక్షణ సమాజంలో అందరి లక్ష్యం, బాధ్యత కావాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అభిప్రాయపడ్డారు. అప్పుడే మెరుగైన జీవ నాన్ని కొనసాగించగలమని స్పష్టం చేశారు. హైడ్రా ఆ దిశగా పని చేయడానికి పునరం కితం కావాలని ఆకాంక్షించారు. బుద్ధభవన్‌లోని హైడ్రా ప్రధాన కార్యాలయంలో శుక్రవారం ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజ్యాంగంలో పేర్కొన్న మేరకే నగరంలో గొలుసుకట్టు చెరువుల పరిరక్షణ కోసం హైడ్రా పని చేస్తోందన్నారు

మూసారాంబాగ్ వంతెన హైడ్రా క్లియరెన్స్...

హిమాయత్‌సాగర్ నుంచి భారీ మొత్తంలో నీటిని కిందకు వదలడంతో మూసీ నదిలో ప్రవాహం పెరిగింది. పై నుంచి వరదతో పాటు కొట్టుకువచ్చిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు మూసారాంబాగ్ వంతెన వద్ద నిలిచిపోతున్నాయి. ఇవి అడ్డం పడి నదీ ప్రవాహానికి ఆటం కంగా మారుతున్నాయి. ఫలితంగా చాదర్‌ఘాట్, మూసారాంబాగ్‌లోని శంకర్‌నగర్, మూసానగర్, రసూల్‌పుర తదితర బస్తీలను వరద ముంచెత్తుతోంది. ఈ విషయం గుర్తిం చి శుక్రవారం రంగంలోకి దిగిన హైడ్రా బృందాలు మూసారంబాగ్ వంతెన వద్ద క్లియరెన్స్ చేపట్టాయి. అక్కడ పేరుకుపోయిన చెత్తను తొలగించే పనులు నిర్వహిస్తున్నాయి. గుర్రపు డెక్కతో పాటు గడ్డి, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిస్తోంది. రెండు జేసీబీలతో పాటు టిప్పర్లను అక్కడే ఉంచిన అధికారులు చెత్తను ఎప్పటికప్పుడు తరలిస్తున్నారు. దీంతో వరద సాఫీగా ముందుకు సాగుతోంది.

హుక్కా పార్టీపై పోలీసులు దాడి: ఏడుగురి అరెస్టు

శంషాబాద్ రూరల్: అనుమతి లేకుండా హుక్కా పార్టీ నిర్వహిస్తున్న ఏడుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ కె.నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండ లంలోని గండిగూడ గ్రామంలో ఉన్న ఎంఆర్‌జీ ఫాంహౌస్‌లో గురువారం రాత్రి కొందరు హుక్కా పార్టీ జరుపుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు దాడులు నిర్వహిం చారు. వారి వద్ద హుక్కా తాగే పరికరాలు, ఒక స్కూటీ, ఐదు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మనీమ్యూల్స్‌కు షెల్టర్!

- 48 గంటల పాటు వారికి హోటళ్లలో బస ఏర్పాటు
- ఖాతాల యాక్టివేషన్ ప్రక్రియ మొత్తం పూర్తి కావడానికే
- విదేశాల్లో తిష్టవేసిన సైబర్ సూత్రధారుల' కొత్త ఎత్తు
- తాజా కేసుల దర్యాప్తులో గుర్తించిన సైబర్ క్రైమ్ కాప్స్

సాక్షి, సిటీబ్యూరో: కాంబోడియా, దుబాయ్, మయన్మార్ కేంద్రంగా సైబర్ క్రైమ్ సిండికేట్స్ నిర్వ హించిన సూత్రధారులు అనుసరిస్తున్న కొత్త పం థాను సైబర్ క్రైమ్ పోలీసులు గుర్తించారు. బాధి తుల నుంచి డబ్బు డిపాజిట్ చేయడానికి అవసర మైన బ్యాంకు ఖాతాలను అందించే మనీమ్యూ ల్స్‌ను 48 గంటల పాటు దళారుల ఆధీనంలో, హోటల్ రూమ్స్‌లో ఉంచుతున్నట్లు దర్యాప్తు అధికా రులు గుర్తించారు. వారి పేర్లు, వివరాలతో తెలిచిన బ్యాంకు ఖాతాలు యాక్టివేషన్ పూర్తి కావడంతో పాటు నగదు డిపాజిట్లు మొదలు కావడంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండటానికే సూత్రధారులు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు చెప్తున్నారు.

తమ ఖాతాలు వాడకుండా మూల్స్‌వి...

కాల్‌సెంటర్ల ఏర్పాటు చేసి మరీ వివిధ రకాలైన సైబర్ నేరాలు చేయిస్తున్న సూత్రధారులు ఇటీవల కాలంలో విదేశాల్లోనే ఉంటున్నారు. వీళ్లు బాధి తుల నుంచి డబ్బు డిపాజిట్ చేయించుకోవడానికి తమ ఖాతాలు వినియోగించరు. టెలిగ్రాం, సిగ్నల్ తదితరు సోషల్‌మీడియాల్లో గ్రూపులు ఏర్పాటు చేయడం ద్వారా తమకు సహకరించే దళారుల్ని గుర్తిస్తున్నారు. వీరి ద్వారా ఆయా ప్రాంతాల్లో ఉన్న చిరుద్యోగులు, నిరుద్యోగులు, చిన్న చిన్న వ్యాపారులను ఆకర్షిస్తారు. వీరి కేవైసీ వివరాలతో, బోగస్ కంపెనీలు తెరిచి ఆపై బ్యాంకు ఖాతాలు తెరిపిస్తుంటారు. ఈ ఖాతాల ద్వారా జరిగే లావాదేవీలపై కమీషన్లు తీసుకునే వారిని మనీ మ్యూల్స్‌గా పరిగణిస్తుంటారు. ఒకప్పుడు ఈ బ్యాంక్ ఖాతాలకు సంబంధించిన వివరాలు, డెబిట్ కార్డులు, చెక్‌బుక్స్ తదితరాలు తీసుకో వడంతో మనీమ్యూల్స్‌ను దళారులు పం పేసేవాళ్లు.

ఖాతాలు దొరకడం గగనం కావడంతో...

ఇలా మనీమ్యూల్స్ ద్వారా తెరిచిన బ్యాంకు ఖాతాల్లో కొన్ని సాంకేతిక కారణాలతో పూర్తిస్థా యిలో యాక్టివేట్ అయ్యేవి కాదు. ఆ ప్రక్రియ పూర్తి చేయడానికి మ్యూల్స్ అందుబాటులో ఉం డరు. దీంతో ఆయా ఖాతాలను సూత్రధారులు వదిలేసేవాళ్లు. గతంలో పోలీసులు సైతం ఈ మనీ మ్యూల్స్ విషయంలో ఉదాశీనంగా వ్యవహరించే వాళ్లు. అయితే కొన్నాళ్లుగా ఈ అంశాన్ని సీరియ స్‌గా తీసుకుంటున్న దర్యాప్తు అధికారులు వీరితో పాటు దళారులను అరెస్టు చేస్తున్నారు. ఈ కార ణంగానే బ్యాంకు ఖాతాలు లభించడం సూత్రధా రులకు గగనంగా మారిపోయింది. ఇలాంటి పరిస్థి తుల్లో ఏ ఒక్క మ్యూల్ ఖాతాను వదలకూడదని సూత్రధారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే దళారుల ద్వారా కనీసం 48 గంటల పాటు మ్యూల్స్‌కు షెల్టర్ ఏర్పాటు చేస్తున్నారు. దళా రులు నివసించే ప్రాంతంలో ఉండే లాడ్జిలు, హోట ళ్లనే దీనికోసం వినియోగిస్తున్నారు. ఆ సమ యాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఖాతాల యాక్టివేషన్, ప్రాథమిక లావాదేవీలను సూత్రధా రులు పూర్తి చేస్తున్నారు.

వర్షానికి కూలిన ఇల్లు

దోమ: మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షా లకు ఓ ఇల్లు కూలిపోయింది. ఈ ఘటన దోమ మండలం గొడుగోనిపల్లిలో శుక్రవారం చోటుచేసు కుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వడ్డే లక్ష్మికి ఏళ్లనాటి బండల ఇల్లు ఉంది. వర్షాలకు పాక్షికంగా దెబ్బతిని వెనుక భాగంలో సగం కూలిపోయింది. ప్రభుత్వం ఆదు కోవాలని బాధితురాలు వేడుకుంది.



ఆదుకోవాలని వేడుకుంటున్న లక్ష్మి

ద్విచక్ర వాహనం ఢీ కొని మహిళ మృతి

మణికొండ: బతుకుదెరువు వచ్చి గృహాల్లో పనిచేసు కుంటున్న ఓ మహిళను శుక్రవారం ఓ ద్విచక్రవా హనం ఢీ కొట్టడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన నార్సింగి మున్సిపాలిటీలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మహబూబాబాద్ జిల్లా కన్వాయిగూడెం కు చెందిన టి.మంజుల(44) నార్సింగిలో నివసిస్తూ పలు గృహాలలో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తుం ది. రోజూలానే బృందావన్ కాలనీలో పనిముగిం చుకుని ఇంటికి వెళ్తున్న క్రమంలో నార్సింగి- గం డిపేట మెయిన్ రోడ్డును దాటుతున్న క్రమంలో పాలామీ-90 అపార్ట్‌మెంట్ ముందు ఏపీ 26సీబీ 2626 నెంబరు ద్విచక్ర వాహనం వేగంగా ఢీ కొట్టిం ది. దాంతో ఆమె తల, నడుము కింది భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను నార్సింగిలోని పల్స్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెం దింది. ఆస్పత్రి వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, మృతదే హాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించినట్టు పోలీసులు తెలిపారు.